సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

మంగళవారం । 18 । జూలై । 2023



చీనీ టన్ను రూ.19 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.19 వేలు పలికాయి.



కిలో టమాట రూ.110

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో సోమవారం కిలో టమాట గరిష్ట ధర రూ.110, కనిష్టం రూ.55 పలికింది.

గరిష్టం/కనిష్టం
36.7°/21.9°

జిల్లాలో సోమవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. గాలివేగం పెరిగింది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షం కురిసింది.

న్యూస్‌రీల్

బత్తలపల్లి పోలీసు స్టేషన్‌ను పరిశీలించిన కేంద్ర బృందం



పోలీస్ స్టేషన్‌లో పరిసరాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యుడు కలయ అరసన్

బత్తలపల్లి: ఉత్తమ పోలీసు స్టేషన్ల గుర్తింపులో భాగంగా కేంద్ర బృందం సోమవారం బత్తలపల్లి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసింది. కలయ అరసన్ నేతృత్వంలోని సభ్యులు స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించారు. వాటిని ఏవిధంగా భద్రపరుస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో వివిధ విభాగాలు, వాటిని నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. స్టేషన్ చుట్టూ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులు పరిశీలించారు. అనంతరం కేంద్ర బృందం సభ్యుడు కలయ అరసన్ విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తాము దేశమంతా పర్యటిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఉమ్మడి చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో పర్యటిస్తున్నామన్నారు. పోలీసు స్టేషన్‌లో సౌకర్యాలు, అందుతున్న సేవలు, పరిసరాల పరిశుభ్రత తదితర వాటిని పరిశీలించి పాయింట్లు ఇస్తామన్నారు. తద్వారా స్టేషన్లకు జాతీయ స్థాయి ర్యాంకింగ్‌ను కేటాయిస్తారని వివరించారు. మెరుగైన ర్యాంకింగ్ దక్కిన పోలీసు స్టేషన్లకు కేంద్రం నుంచి నిధులు అందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ టీవీ శ్రీహర్ష, ఏఎస్‌ఐ సోమశేఖర్‌మూర్తి, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

నాణ్యమైన సరుకులు విక్రయించండి



బియ్యం కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ, డీఎస్‌ఓ

పుట్టపర్తి అర్బన్: ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యావసరాల కేంద్రంలో నాణ్యమైన సరుకులనే విక్రయించాలని జాయింట్ కలెక్టర్ చేతన్ ఆదేశించారు. సోమవారం ఆయన పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన నిత్యావసరాల విక్రయ కేంద్రాన్ని సందర్శించారు. మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరగడంతో సామాన్యులకు తక్కువధరకే అందించేందుకు ప్రభుత్వమే విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కేంద్రంలో సోనామసూరి బియ్యం కిలో రూ.44, కిలో కందిపప్పు రూ.135కే విక్రయిస్తున్నారన్నారు. ధరలు తగ్గే వరకూ విక్రయ కేంద్రాలు కొనసాగుతాయన్నారు. ఆయన వెంట డీఎస్‌ఓ వంశీకృష్ణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

చేనేతల సంక్షేమానికి కృషి



మిషన్లు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ జయరామిరెడ్డి

ధర్మవరం: చేనేతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి తెలిపారు. సోమవారం వారు స్థానిక పుట్లమ్మ చేనేత క్లస్టర్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద 90 శాతం సబ్సిడీతో 87 మందికి జాకార్డు లిఫ్టింగ్ మిషన్లు, 85 మందికి 240 హుక్స్ జాకార్డులు, ఇద్దరికి వైండింగ్ మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చేనేతలు సబ్సిడీ కింద అందిన మిషన్లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. చేనేతలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు జింకా కంబగిరి, కౌన్సిలర్లు మారుతి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దన్న, కాచర్ల అంజి, గడ్డం రంగా, బాలం గోపాల్, చేనేత, జౌళిశాఖ ఏడీ రమేష్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కదిరి అర్బన్: కర్ణాటకకు తరలుతున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే... సోమవారం మండల పరిధిలోని ఎరుకులవాండ్లపల్లి టోల్ గేట్ సమీపంలో కదిరి రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సూర్యనారాయణ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అనంతపురం వైపు నుంచి కర్ణాటకకు వెళ్తున్న ఐషర్ వాహనాన్ని తనిఖీ చేయగా, 164 క్వింటాళ్ల రేషన్ బియ్యం కనిపించాయి. దీంతో వాహన డ్రైవర్ రవీంద్రను అదుపులోకి తీసుకుని వాహనాన్ని స్టేషన్ తరలించారు.



పట్టాలు అందుకోవడానికి వచ్చిన విద్యార్థులు



గోల్డ్‌మెడల్స్ అందుకున్న విద్యార్థుల ఆనంద హేల



ఎస్కేయూ క్యాంపస్‌లో రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్. చిత్రంలో హేమచంద్రారెడ్డి, వీసీ రామకృష్ణారెడ్డి, కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

ప్రతిభకు పట్టాభిషేకం

- వైభవంగా ఎస్కేయూ 21వ స్నాతకోత్సవం
- మహంతేష్‌కు గౌరవ డాక్టరేట్, పలువురికి డాక్టరేట్ పట్టాలు
- ఎనిమిది మందికి గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాలు
- ఉత్తేజపరిచేలా గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం

అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సంబరం అంబరమంటింది. భువన విజయం ఆడిటోరియంలో 21వ స్నాతకోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఏపీ గవర్నర్/యూనివర్సిటీ చాన్సలర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2021–22 విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం 9,150 మంది విద్యార్థులకు డిగ్రీలు సిద్ధం చేశారు. వీరిలో 90 మంది విద్యార్థులకు కార్యక్రమంలో డాక్టరేట్ పట్టాలు అందించారు. 44 మందికి గాను నేరుగా 8 మందికి గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందజేశారు. గౌరవ డాక్టరేట్‌ను సమర్థనం ట్రస్టు ఫర్ ది డిజేబుల్డ్ వ్యవస్థాపక మేనేజింగ్ ట్రస్టీ, భారత మాజీ అంధ క్రికెటర్ మహంతేష్ జీ. కే గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.

ప్రముఖులు.. ప్రత్యేకతలు

- 20 ఏళ్ల తర్వాత గవర్నర్ ఎస్కేయూకు రావడం గమనార్హం. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవంలో ఉత్తేజపూరితమైన ప్రసంగం చేశారు.
- యూనివర్సిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను గవర్నర్ ప్రారంభించారు. వర్సిటీలోకి ప్రవేశించిన అనంతరం తొలుత క్యాంపస్‌లోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఇంజినీరింగ్ కళాశాలలో నూతన అకడమిక్ భవనాన్ని, కొత్తగా నిర్మించిన తారు రోడ్డు, ఇంజినీరింగ్ కళాశాల మెన్స్‌హాస్టల్ భవనాలను గవర్నర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, సీఈఓ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- గవర్నర్ రాక నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. నిర్వహణ కమిటీలు సమర్థవంతంగా పనిచేయడంతో నిర్దేశించిన సమయానికే స్నాతకోత్సవం ప్రారంభమై విజయవంతంగా సాగింది.



ఎస్కేయూ 21వ స్నాతకోత్సవంలో మహంతేష్ జీకేకు గౌరవ డాక్టరేట్‌ను అందజేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

బోధన, పరిశోధన, విస్తరణలో ఎస్కేయూకు మంచి గుర్తింపు

- గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి బోధన, పరిశోధన, విస్తరణలో మంచి గుర్తింపు ఉందని ఏపీ గవర్నర్, యూనివర్సిటీల చాన్సలర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. ఎస్కేయూ 21వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. రాష్ట్రీయ ఉచ్ఛతార్ శిక్షా అభియాన్ నిధులు వినియోగించి వర్సిటీలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశారని ప్రశంసించారు. జాతీయ సేవా పథకం అమలులో వర్సిటీ ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం ద్వారా స్టార్టప్ కంపెనీలు, వినూత్న ఆవిష్కరణలకు దన్నుగా నిలుస్తుండడం అభినందనీయమన్నారు. స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీం కింద అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం అర్హత సాధించడం సంతోషదాయకమన్నారు. గ్రామీణ ప్రాంత ఆవిష్కరణలకు, సుస్థిరాభివృద్ధిని పెంపొందించడానికి భవిష్యత్తులో నోడల్ సెంటరుగా ఆవిర్భవించాలని ఆకాంక్షించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సహకారంతో అత్యాధునిక వాతావరణ పరిశోధన ప్రయోగశాల కలిగి ఉండడం విశేషమన్నారు. నూతన ఆవిష్కరణలు, ప్రోత్సాహక పారిశ్రామిక విధానం, పర్యావరణ వ్యవస్థను పెంపొందించడంలో ఎస్కేయూ రాబోవు రోజుల్లో మంచి వేదిక కానుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

వేదిక ముందు...

యూపీఎస్సీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ వై.వెంకట్రామిరెడ్డి, జేఎన్‌టీయూ అనంతపురం వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన, మేయర్ వసీం, ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాజూరి రామకృష్ణారెడ్డి, ఏపీ నాటక అకాడమీ చైర్‌పర్సన్ రాగే హరిత తదితరులు ఆశీనులయ్యారు.

విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు..

గ్రాడ్యుయేట్లు, డాక్టరేట్లు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు అని ఎస్కేయూ వీసీ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అధ్యాపకుల అకడమిక్ ఎక్సలెన్స్, అచంచలమైన అంకితభావానికి నిదర్శనమే గ్రాడ్యుయేట్‌ల పురోగతి అని అభివర్ణించారు. గొప్ప పాలకుడు, మహనీయుడైన శ్రీకృష్ణదేవరాయలు పేరుతో ఏర్పడిన ఎస్కేయూనివర్సిటీ 29 విభాగాల ద్వారా 37 పీజీ కోర్సులు అందిస్తోందన్నారు. 88 అనుబంధ డిగ్రీ కళాశాలలు, 16 పీజీ కళాశాలలు కొనసాగుతున్నాయన్నారు. 2020–21 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టామని, యూజీ స్థాయిలో నూతన పాఠ్యప్రణాళిక అమలు చేస్తున్నామని వివరించారు. 2021–22 ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో ఎస్కేయూ 150–200 మధ్యన నిలిచిందన్నారు. అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అద్భుతమైన అవకాశం కల్పిస్తున్నామని, ఇప్పటికే 35 స్టార్టప్ కంపెనీలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఔత్సాహిక పారిశ్రామిక హబ్‌గా మారుతుందన్నారు.

గౌరవ డాక్టరేట్ అపురూపం

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవడం అపురూప ఘట్టమని సమర్థనం ట్రస్టు ఫర్ ది డిజేబుల్డ్ వ్యవస్థాపక మేనేజింగ్ ట్రస్టీ, భారత మాజీ అంధ క్రికెటర్ మహంతేష్ జీ.కే. అన్నారు. సోమవారం ఎస్కేయూ 21వ స్నాతకోత్సవం సందర్భంగా గౌరవ డాక్టరేట్‌ను ఆయన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'శ్రీకృష్ణదేవరాయల చక్రవర్తికి గొప్ప ప్రాముఖ్యత ఉంది. కన్నడ రాజ్య రమణ, మూరు రాయర గండ, ఆంధ్రభోజ తదితర బిరుదులతో విజయనగర సామ్రాజ్యాన్ని పాలించారు. శ్రీకృష్ణదేవరాయలు నైపుణ్యం కలిగిన సైనిక వ్యూహకర్త మాత్రమే కాదు కళలు, సాహిత్యం, వాస్తు శిల్పానికి పోషకుడు కూడా. ఆయన విజయనగర సామ్రాజ్య స్వర్ణ యుగానికి ప్రతీక. ఆయన వారసత్వం నేటికీ ప్రతిధ్వనిస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య అంతరాన్ని తగ్గించి మన భాగస్వామ్య వారసత్వ సంపదను ప్రదర్శిస్తుంది. అటువంటి గొప్ప పాలకుడి పేరుతో ఉన్న శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నా'నన్నారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపడమే తమ సమర్థనం ట్రస్టు కర్తవ్యమన్నారు. ప్రత్యేక బోధన, సహాయక సాంకేతికతలు, సమ్మిళిత విద్యా వాతావరణం సృష్టించడం, అడ్డంకులను విచ్ఛిన్నం చేసి దివ్యాంగుల్లో విద్యను పెంపొందించి, జీవనోపాధి కల్పించే దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నామన్నారు.



పట్టా అందుకున్న అన్నను అభినందిస్తున్న సోదరి



భువన విజయం ఆడిటోరియంలోకి వస్తున్న యూనివర్సిటీ అధికారులు





హాజరైన ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత, యూపీఎస్సీ మాజీ సభ్యుడు వై.వెంకట్రామిరెడ్డి, జేఎన్‌టీయూ వీసీ రంగ జనార్దన

'పెండింగ్' మాటే వినిపించొద్దు

- 'జగనన్నకు చెబుదాం', స్పందన అర్జీలన్నీ సకాలంలో పరిష్కరించాలి
- ఉపాధిలో కూలీల సంఖ్య పెరగాలి: కలెక్టర్ అరుణ్‌బాబు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: 'జగనన్నకు చెబుదాం', 'స్పందన' అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక్క అర్జీ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. సోమవారం ఆయన జాయింట్ కలెక్టర్ చేతన్, డీఆర్‌ఓ కొండయ్య, ఆర్డీఓ భాగ్యరేఖ, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య తదితరులతో కలిసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు 260 అర్జీలు అందించగా, కలెక్టర్ అర్జీదారులతో ఓపికతో మాట్లాడారు. కొన్ని అర్జీలపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి సమస్యకూ ఓ పరిష్కారం ఉంటుందని, అర్జీదారులకు ఈ విషయాన్ని తెలియజేసి సంతృప్తి చెందేలా చూడాలన్నారు. స్పందనలో ఒకసారి అందిన అర్జీ సకాలంలో పరిష్కరించకపోతే అర్జీదారుడు మళ్లీ స్పందనకు వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు ఈ విషయాన్ని గుర్తించి ఎప్పటికప్పుడు అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న ఉపాధి పనులకు 65 వేల మంది కూలీలు వస్తున్నారని, కూలీల సంఖ్య లక్షకు పెంచాలన్నారు. కేటాయించిన లక్ష్యంలో రామగిరి, పెనుకొండ, రొద్దం మండలాలు 20 శాతం, చిలమత్తూరు మండలంలో 25 శాతం చేరుకుందన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఆయా మండలాల అధికారులు వెంటనే పురోగతి సాధించాలన్నారు. లేబర్ మొబలైజేషన్, ప్లాంటేషన్, ఎస్సీ, ఎస్టీ ప్లాంటేషన్‌కు సంబంధించి లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలపై ప్రతివారం సమీక్షించి సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు.

21న మడకశిర నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా ఇటీవల పుట్టపర్తి నియోజకవర్గ సమీక్ష పూర్తయ్యిందని, ఈనెల 21వ తేదీన మడకశిర నియోజకవర్గానికి సంబంధించి మడకశిర వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో సమీక్ష ఉంటుందన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారన్నారు. ఈనెల 19వ తేదీలోపు నియోజకవర్గ ప్రగతి, సమస్యలు, ఇతర అంశాలపై అధికారులు వివరాలను సేకరించి సీపీఓకు అందజేయాలన్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా నిర్వహించే సమావేశాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు కచ్చితంగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సీపీఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పీడీ చంద్రమౌళిరెడ్డి, డీపీఓ విజయ్‌కుమార్, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ గోపాల్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ కృష్ణారెడ్డి, జేడీ పద్మమ్మ, డీహెచ్‌ఓ చంద్రశేఖర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామకృష్ణ, నోడల్ ఆఫీసర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో వచ్చిన కొన్ని అర్జీలు

- తనకు నల్లచెరువు మండలం నామనవారిపల్లిలోని సర్వే నంబర్ 54–5లో 51 సెంట్లు భూమి ఉందని పట్టాదార్ పాస్ పుస్తకం అందజేయాలని నారాయణ కలెక్టర్‌ను కోరారు.
- కొత్తచెరువు మండలం కేశాపురంలో పలు మహిళా సంఘాలకు చెందిన స్త్రీ నిధి డబ్బు చెల్లించినా ఆన్‌లైన్‌లో బాకీ ఉన్నట్లు చూపుతున్నారని పలువురు మహిళలు కలెక్టర్‌కు విన్నవించారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని వాపోయారు. ఫలితంగా తమకు రుణమాఫీ డబ్బు చెల్లించకుండా నిలుపుదల చేశారన్నారు. తమకు రుణమాఫీ మొత్తం అందేలా చూసి న్యాయం చేయాలని కోరారు.

ఉద్యానం.. ఉత్సాహం

- ముమ్మరంగా హార్టికల్చర్ ప్లాంటేషన్
- జిల్లాకు 6 వేల ఎకరాల లక్ష్యం
- ఇప్పటికే ఐదు వేల ఎకరాలకు అనుమతులు
- మూడు వేల ఎకరాల్లో పనులు ప్రారంభం
- ఇప్పటికే పలుచోట్ల మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి

సాక్షి, పుట్టపర్తి: తక్కువ పెట్టుబడి...ఎక్కువ లాభం ..అందుకే ఇప్పుడు రైతులంతా ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. రైతుల ఆసక్తికి అనుగుణంగా ప్రభుత్వం కూడా పలు ప్రోత్సాహాలు అందిస్తోంది. రాయితీలతో పాటు కూలి పనులకు బిల్లుల రూపంలో నగదు చెల్లిస్తోంది. అంతేకాకుండా మొక్కలూ పంపిణీ చేస్తోంది. అందువల్లే జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం ఏటికేడు పెరుగుతోంది. మొక్కల పంపిణీ, నిర్వహణ, కూలి ఖర్చులు, కంచె ఏర్పాటు తదితర పనులకు ప్రభుత్వమే నగదు చెల్లిస్తుండటంతో ఉద్యాన పంటల సాగు జిల్లాలో ఉత్సాహంగా సాగుతోంది.

ఉపాధి హామీ పథకంలో భాగంగా...

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో ఉద్యాన పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద గుంత తవ్వడం మొదలు మొక్కలు అందించడం వాటి నిర్వహణకూ డబ్బులిస్తోంది. ఇందుకు ఐదు ఎకరాల్లోపు భూమి ఉండి, ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉన్న రైతులు అర్హులు. పొలానికి సంబంధించి పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా బుక్కు, ఆధార్ కార్డు జిరాక్సు అందజేయాల్సి ఉంటుంది. అర్హులైన రైతులు సపోట, మామిడి, చీనీ, జామ, చింత, నేరేడు, సీతాఫలం, కొబ్బరి, దానిమ్మ, నిమ్మ తదితర పండ్లతోటలతో పాటు మల్లె, గులాబీ తదితర పూలతోటలూ సాగు చేసుకోవచ్చు.



ఓ రైతు పొలంలో నాటేందుకు తెచ్చిన మొక్కలు

జిల్లాలో డ్రైల్యాండ్ హార్టికల్చర్ ఇలా..

లక్ష్యం 6,000 ఎకరాలు	అంచనాలు పూర్తి 5,700 ఎకరాలు
మంజూరు 5,600 ఎకరాలు	గుంతల తవ్వకం 3,600 ఎకరాల్లో
మొక్కలు నాటడం పూర్తి 520 ఎకరాలు	గుంతలు, మొక్కలు నాటేందుకు గడువు జూలై 20

అవగాహన కల్పిస్తున్నాం

ఉద్యాన పంటల సాగుపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం అందించే రాయితీల గురించి స్పష్టంగా చెబుతున్నాం. ఉద్యాన పంటల సాగు లక్ష్యం ఏటా పెరుగుతోంది. గడువులోపు అంచనాలు పూర్తి చేసి గుంతలు తవ్వించి చెట్లు నాటిస్తున్నాం.

– రామాంజనేయులు, పీడీ, డ్వామా

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

హిందూపురం టౌన్: స్థానిక ఎంజీఎం క్రీడామైదానంలో సోమవారం జిల్లా స్థాయి జూనియర్ త్రోబాల్ పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. బాలుర విభాగంలో మంజునాథ్, నందీష్, యష్వర్ధన్, రక్షిత్ కుమార్, బాబు, బాలికల విభాగంలో అంకిత, అపర్ణ, హసిని, షిఫా, రితికా ఎంపికయ్యారు. వీరు ఈ నెల 25న గుంటూరు జిల్లా తెనాలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ప్రక్రియను ఎంజీఎం పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రమణ, జిల్లా త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి, పీడీ సురేష్, సీనియర్ క్రీడాకారుడు సలీమ్ పర్యవేక్షించారు.


రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

గవర్నర్‌కు ఘన వీడ్కోలు

పుట్టపర్తి అర్బన్: రెండు రోజుల అనంతపురం జిల్లా పర్యటనను ముగించుకుని తిరుగు ప్రయాణంలో శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలోని రక్షా అకాడమీకి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు సోమవారం సాయంత్రం జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవ రెడ్డి, జాయింట్ కలెక్టర్ చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రోడ్డు మార్గంలో ఆయన బెంగళూరుకు వెళ్లారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్


గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు


అనంతపురంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో గవర్నర్‌ను కలిసిన ఎంపీ గోరంట్ల మాధవ్

కట్టుకున్నోడే మోసం చేశాడు

- ఎస్పీ మాధవరెడ్డికి బాధితురాలి ఫిర్యాదు
- 'పోలీసు స్పందన'కు 70 వినతులు

పుట్టపర్తి టౌన్: 'అగ్నిసాక్షిగా వేసిన ఏడడుగుల బంధాన్ని కాదన్నాడు. పెద్దల సమక్షంలో కట్టిన తాళిని ఎగతాళి చేశాడు. వైకల్యంతో పుట్టిన ఇద్దరు ఆడపిల్లలను చూసిన తర్వాత భార్యపై ద్వేషం పెంచుకున్నాడు. వివాహేతర సంబంధం మోజులో పరాయి మహిళతో ఉడాయించాడు. అన్యాయం చేశారంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కితే న్యాయం చేకూరలేదు. ఇప్పటికైనా న్యాయం చేయండి' అంటూ ఎస్పీ మాధవ రెడ్డిని ఓ వివాహిత ఆశ్రయించింది.

బాధితురాలు తెలిపిన మేరకు.. తాడిమర్రి మండలం చిలకలకొండమానుపల్లి గ్రామానికి చెందిన జ్యోతికి 15 సంవత్సరాల క్రితం బుక్కపట్నం మండలం కృష్ణాపురం నివాసి హరికృష్ణతో వివాహమైంది. వైకల్యంతో బాధపడుతున్న ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన తర్వాత భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ ఆమెతో పాటు బెంగళూరుకు వెళ్లిపోయాడు. అప్పటి నుంచి పిల్లల పోషణ భారమైంది. విషయాన్ని అత్తింటి వారికి తెలిపితే వారి నుంచి చిత్రహింసలు మొదలయ్యాయి. ఈ విషయంపై బుక్కపట్నం పోలీస్టేషన్‌లో గతంలో ఆమె ఫిర్యాదు చేసింది. అయినా న్యాయం చేకూరలేదు. తనకు న్యాయం చేసి బిడ్డలను కాపాడాలని కోరుతూ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి చేరుకుని ఎస్పీ మాధవరెడ్డికి ఫిర్యాదు చేసింది. స్పందించిన ఎస్పీ నేరుగా బుక్కపట్నం పోలీసులతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలికి న్యాయం చేయాలని ఆదేశించారు. కాగా, స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యలపై 70 వినతులు అందాయి. ఎస్పీ మాధవరెడ్డి స్వయంగా అర్జీదారుల నుంచి ఫిర్యాదుల స్వీకరించి, బాధితులతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్పీ మాధవరెడ్డికి ఫిర్యాదు చేస్తున్న జ్యోతి

కౌన్సెలింగ్‌కు హాజరుకండి

పుట్టపర్తి: బుక్కపట్నంలోని డైట్ కళాశాలలో ఈ నెల 20వ తేదీ లోపు మొదటి దశ కౌన్సెలింగ్‌కు అర్హులైన అభ్యర్థులు హాజరు కావాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ పిలుపునిచ్చారు. ప్రొవిజినల్ అలాట్‌మెంట్ ఆర్డర్ పొందిన అభ్యర్థులు సరైన ధ్రువీకరణ పత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు.

యువకుడి ఆత్మహత్య

పెనుకొండ: కుటుంబ కలహాలు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... సోమందేపల్లికి చెందిన బలిజ రామాంజి (32)కి ఇద్దరు భార్యలు. చేనేత కార్మికుడిగా జీవనం సాగించేవాడు. కుటుంబంలో మనస్పర్థలు చెలరేగడంతో మొదటి భార్యకు విడాకులు ఇచ్చాడు. అయినా కలహాలు తగ్గలేదు. దీంతో విసుగు చెందిన రామాంజి సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రైలులో గుర్తు తెలియని వృద్ధుడి మృతి

ధర్మవరం: రైలులో ప్రయాణిస్తూ ఓ గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. ధర్మవరం రైల్వే పోలీసులు తెలిపిన మేరకు... మైసూరు నుంచి కాచిగూడకు ఆదివారం సాయంత్రం బయలుదేరిన ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రికి ధర్మవరం రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఆ సమయంలో ప్రయాణికుల నుంచి సమాచారం అందుకున్న జీఆర్పీ ఎస్‌ఐ గోపీకుమార్, సిబ్బందితో కలసి జనరల్ బోగీని పరిశీలించారు. దాదాపు 60 నుంచి 70 ఏళ్ల మధ్య వయసున్న ఓ వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించి, ఆస్పత్రికి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. నారింజ, పిస్తా గ్రీన్ రంగు ఎరంర చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఆచూకీ తెలిసిన వారు 94406 27640, 94405 52808కు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.



రైతులకు అండగా జగన్ సర్కార్

- జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎ.రమణారెడ్డి

పుట్టపర్తి అర్బన్: విత్తు మొదలు పంట విక్రయాల వరకూ రైతులకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించే నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై రైతులకు వారం రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం పుట్టపర్తి మండలం చెర్లోపల్లి రైతు భరోసాకేంద్రంలో ప్రారంభించారు. అనంతపురం జిల్లా రెడ్డిపల్లి కృషివిజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ మల్లీశ్వరి, ఏరువాక కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ రామసుబ్బయ్య, రెడ్డిపల్లి శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్‌రెడ్డి హాజరై, రైతులకు శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుండడంతో కేవలం వ్యవసాయం చేయడానికి సమాయత్తం కావాలని రైతులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సహకారంతో దాదాపు 2,560 మంది రైతులకు రూ.47 లక్షల విలువైన పైపులు, స్ప్రింక్లర్లు, డ్రిప్, టార్పలిన్, మందు పిచికారీ యంత్రాలు, గడ్డి కత్తిరించే మిషన్లు సమకూర్చినట్లు గుర్తు చేశారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. పంటల ఉత్పత్తితో పాటు తక్కువ పెట్టుబడితో సాగు చేసే తీరును వివరించారు. రైతులను వ్యవసాయ బాట పట్టించడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హనుమంతరెడ్డి, టెక్నికల్ ఆఫీసర్ భాస్కర్, నాగరాజు, ఓబిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆవుటాల రమణారెడ్డి

జిల్లా పర్యటనకు వచ్చిన ట్రైనీ కలెక్టర్లు


తోలుబొమ్మల తయారీని వివరిస్తున్న దళవాయి చలపతి

పుట్టపర్తి అర్బన్/ధర్మవరం రూరల్/లేపాక్షి: రాష్ట్రానికి కేటాయించిన 10 మంది ట్రైనీ కలెక్టర్లు సోమవారం జిల్లా పర్యటనకు వచ్చారు. శిక్షణలో భాగంగా తొలుత పుట్టపర్తికి చేరుకున్న వారు కలెక్టర్ అరుణ్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా వారికి జిల్లా ప్రాముఖ్యతను కలెక్టర్ వివరించారు. అనంతరం ప్రశాంతి నిలయానికి వెళ్లి సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డీఆర్‌ఓ కొండయ్య తదితరులను వారు మర్యాద పూర్వకంగా కలిశారు.

నిమ్మలకుంట గ్రామ సందర్శన

ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామాన్ని ట్రైనీ కలెక్టర్లు సందర్శించి పద్మశ్రీ అవార్డు గ్రహీత దళవాయి చలపతిని కలసి అభినందించారు. ఈ సందర్భంగా తోలుబొమ్మల తయారీని ఆయన వివరించారు. అనంతరం ధర్మవరంలోని చేనేత మగ్గాలను పరిశీలించారు. చేతి మగ్గాలపై పట్టు చీరలను నేసే తీరును కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ తిప్పేనాయక్, తహసీల్దార్ యోగీశ్వరీదేవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ పర్యాటక కేంద్రమైన లేపాక్షిలోని వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి, విశేష పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారి వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, తహసీల్దార్ బాబు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే మైనార్టీల అభ్యున్నతి

- జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ మొఘల్ నూరుల్లా

గాండ్లపెంట: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో మైనార్టీల అభ్యున్నతి మొదలైందని, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ మొఘల్ నూరుల్లా అన్నారు. గాండ్లపెంట మండలం కమతంపల్లి, కటారుపల్లి, తూపల్లి, మలమీదపల్లి, కటకంవారిపల్లి, తాళ్లకాల్వ, ఎర్రజేనుపల్లి, రెక్కమాను, గాండ్లపెంట గ్రామాల్లోని మసీదుల్లో సోమవారం 'హార్‌దిల్ మే వైఎస్సార్ – హం సబ్ జగన్ కే సాథ్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నూరుల్లా మాట్లాడుతూ.. వివిధ పథకాల కింద ముస్లింలకు రూ.వేల కోట్ల మేర లబ్ధిని ప్రభుత్వం చేకూర్చిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు మండలి డిప్యూటీ ఛైర్మన్ స్థానాన్ని ముస్లింలకు కేటాయించిన ఘనత సీఎం జగనేదేనన్నారు. హజ్ యాత్రకు వెళ్లేందుకు విజయవాడ నుంచి విమాన సర్వీసును ప్రారంభించడానికి ఒక్కో హాజీకి అయ్యే రూ.80వేలు ఆదనంగా చెల్లించాల్సి వచ్చినా తక్షణమే 1,800 మంది హాజ్ యాత్రికులకు రూ.1,500 కోట్లు జమ చేశారన్నారు. జగనన్నకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా మసీదుల ఇమామ్‌లు, మౌజన్లు, ముతవల్లిలు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాడిమర్రి శాఖ, శ్రీ సత్యసాయి జిల్లా.

అనుబంధం-IV రూల్ 8(1)

స్వాధీనతా ప్రకటన

రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిమర్రి బ్రాంచ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు 04-01-2022న డిమాండ్ నోటీసులు మరియు 23-01-2022 తేదీ గల పత్రికా ప్రకటన జారీచేసి, దిగువ తెలిపిన రుణగ్రహీతలు (దిగువ క్ర.సం. 1 & 2లో పేర్కొన్నారు).

క్ర.సం.	రుణ గ్రహీత మరియు గ్యారంటార్ పేరు మరియు చిరునామా
1	**A/C No.s: 38537877106** (అస్సెట్ బ్యాక్‌డ్ అగ్రి లోన్) శ్రీ బొమ్మక ఆదినారాయణరెడ్డి తండ్రి బి. రోశిరెడ్డి, డి.నెం.6/14, మద్దలచెరువు గ్రా॥ - పోస్ట్, తాడిమర్రి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. గ్యారంటార్ : శ్రీ అంతపు ఓబిరెడ్డి తండ్రి ఎ. వీరనారపరెడ్డి, డి.నెం. 6/1/1997, బ్లూ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, స్ట్రీట్ నెం. 510, కొవ్వూరు నగర్, అనంతపురము వారిని సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 4-1-2022 నాటికి రూ॥ 18,71,605.58 (పద్దెనిమిది లక్షల డెబ్బయి ఒక్క వేల ఆరు వందల అయిదు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే) లోను తిరిగి చెల్లించవలసిందిగా కోరారు. మీరు 5-1-2022 నుండి వర్తింపుతో తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ చెల్లించుటకు కూడ మీరు బాధ్యులై ఉన్నారు. రుణగ్రహీత గ్యారంటార్ అకౌంట్ నెం. 38537877106 కలిగిన అసెట్ బ్యాక్డ్ అగ్రిలోన్‌కు సంబంధించిన 28-1-2022న రూ॥ 2,36,925 జమ చేయడం ద్వారా చెల్లించారు. 30-3-2022న రూ॥ 5,00,000 జమ చేయడం ద్వారా చెల్లించారు. 18-8-2022 రూ॥ 3,00,000 జమ చేయడం ద్వారా చెల్లించారు. 15-9-2022 రూ॥ 20,000 జమ చేయడం ద్వారా చెల్లించారు.
2	**A/C No.s: 38537876135** (అస్సెట్ బ్యాక్‌డ్ అగ్రి లోన్) రుణగ్రహీత శ్రీమతి అంతపు సులోచన భర్త అంతపు సుధాకర్ రెడ్డి డి.నెం. 6/2/464 బ్లూ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, కోవూర్ నగర్, అనంతపురము. జిల్లా. గ్యారంటార్ : శ్రీ అంతపు ఓబిరెడ్డి తండ్రి ఎ. వీరనారపరెడ్డి డి.నెం.6/1/1997 బ్లూ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, స్ట్రీట్ నెం. 510, కోవూర్ నగర్, అనంతపురము.వారిని సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 4-1-2022 నాటికి రూ॥ 31,91,956.17 (ముప్పయి ఒక్క లక్షల తొంబయి ఒక వేల తొమ్మిది వందల యాభై ఆరు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే చెల్లించవలసిందిగ. సదరు మీరు 5-1-2022 నాటికి వర్తింపుతో నుండి భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ చెల్లించుటకు బాధ్యులై ఉన్నారు. రుణగ్రహీత / గ్యారంటార్ అకౌంట్ నెం. 38537876135 గలిగిన అసెట్ బ్యాక్డ్ అగ్రిలోన్‌కు 30-3-2022న 11,25,000 జమచేయడం ద్వారా చెల్లించారు. 18-8-2022 న రూ॥ 4,00,000 జమచేయడం ద్వారా చెల్లించారు. 15-9-2022న 9,21,000 జమచేయడం ద్వారా చెల్లించారు.

అయితే నోటీసులో డిమాండ్ చేసిన పూర్తి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ లోని 8 లో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఇందులో దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 12-7-2023న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత / గ్యారంటార్‌కు (పై క్ర. సం 1 & 2లో పేర్కొన్న) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగ నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తిలో వ్యవహరించదరనియు మరియు సదరు ఆస్తితో ఏవైన వ్యవహారాలు జరిపితే అవి 1) 12-7-2023 నాటికి 11,90,318 (పదకొండ లక్షల తొంబయి వేల మూడువందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే.) 2) 12-7-2023 నాటికి రూ॥11,92,284 (పదకొండు లక్షల తొంబయి వేల రెండు వందల ఎనబయి నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్టులలో రేటు వంతున తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాడిమర్రి బ్రాంచ్, శ్రీ సత్యసాయి జిల్లా వారి ఛార్జ్‌కు లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీత/గ్యారంటార్ (పై క్ర. నం 1 & 2లో పేర్కొనబడిన) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

తనఖా పెట్టిన ఆస్తి వివరములు : పార్ట్ -1 : డాక్యుమెంట్‌లో పేర్కొనబడిన తాకట్టు పెట్టిన ఆస్తులు అంటే స్టాక్స్, బుక్స్, డెబ్స్, రిసివబుల్స్, కంజుమబుల్ స్టోర్స్ & విడిభాగాల సహ కరెంట్ అసెట్స్ మరియు తాకట్టు పెట్టిన చరప్లాంట్ & మిషినరి అన్నిటిని పేర్కొన్నాము. **పార్ట్ -2 :** తనఖా డాక్యుమెంట్లు / డీట్స్ తనఖా పెట్టిన ఆస్తి వివరములు కలిగిన డాక్యుమెంట్లలో పేర్కొన్న విధంగా బ్యాంకునకు తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరముల పేర్కొనవలెను. (షెడ్యూల్ -బి) రిజిస్టర్ సేల్‌డిడ్ డాక్యూమెంట్ నెం. 3381/1993 తేది 17-06-1993 ప్రకారం అనంతపురము రూరల్ యస్.ఆర్.డి మరియు అనంతపురము ఆర్.డి పరిధిలోని అనంతపురము మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కక్కలపల్లి విలేజ్ ఫీల్డ్స్‌లో గల ఇంటి సైట్ ప్లాట్.

బాబు	స్వభావం	S.No.	ఎ.సెంట్లు	ఎ.సెంట్లు	H.S.
ప్రభుత్వ	ఖుష్కి	53/9ఎ	12.25 పైకి	0.13.6	0.053

వాస్తవ ప్రకారం కొలతలు : తూర్పు-పశ్చిమం : 60 అడుగులు లేదా 18.29 మీటర్లు, **ఉత్తరం-దక్షిణం :** 62 అడుగులు లేదా 20.12 మీటర్లు **మొత్తం విస్తీర్ణం : 413.33 చ.గ.లు. సేల్‌డీడ్ ప్రకారం కొలతలు : తూర్పు-పశ్చిమం :** 90 అడుగులు లేదా 27.03 మీటర్లు, **ఉత్తరం-దక్షిణం :** 66 అడుగులు లేదా 20.12 మీటర్లు **మొత్తం విస్తీర్ణం : 660.00 చ.గ.లు. వాస్తవ ప్రకారం సరిహద్దులు : తూర్పు :** చాకల సుబ్బమ్మ ఇల్లు, **పశ్చిమం :** ఈ ప్లాటులో పిడతల హరినికి విక్రయించబడిన భాగం **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** ఇతరులు ఖాళీ స్థలం, **సేల్‌డీడ్ ప్రకారం సరిహద్దులు : తూర్పు :** చాకల సుబ్బమ్మ ఇల్లు, **పశ్చిమం :** మహమ్మదీయులు ఇల్లు, **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** ఇతరులు ఖాళీ స్థలం. గమనిక : రుణగ్రహీత మరియు గ్యారంటార్‌కు : 1) 660 చ.గ.ల విస్తీర్ణం గజాల అని పేర్కొంటు 04-01-2022న తేదీ గల డిమాండ్ నోటీస్ (13-2)ను మేము పంపాము మరియు డాక్యుమెంట్ ప్రకారం అదే కొలతలు ఇస్తూ 23-01-2022 తేదీగల పత్రికా ప్రకటన కూడా ఇచ్చాము. వ్యాల్యూయేషన్ మరియు తనఖా పెట్టిన తనఖా డాక్యుమెంట్ ప్రకారం బ్యాంకుకు తాఖట్టు పెట్టిన సైట్ విస్తీర్ణం 413.33 చ.గ.లు మొత్తము. 2) ఇంతకుమునుపు ఇచ్చిన స్వాధీన ప్రకటన, నోటీసులు ఆ తర్వాత ఇచ్చిన **SARFAESI** నోటీసులు ఉపసంహరించబడినవి.

తేది : 12-07-2023
ప్రదేశం : తాడిమర్రి

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిమర్రి బ్రాంచ్, శ్రీ సత్యసాయి జిల్లా.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, అనంతపురము , డి.నెం.6-3-145, రెవిన్యూ వార్డునెం.6, రాంనగర్, అనంతపురము- 515004, ఫోన్: 08554-226066, ఈమెయిల్:roatp-ee1@appcb.gov.in

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పులు మంత్రిత్వ శాఖ ప్రకటన నెం.యస్.ఓ.1533, తేది:14.09.2006 మరియు తదుపరి సవరణలకు అనుగుణంగా శ్రీమతి టి.జ్యోతి గారు శ్రీ సత్యసాయి జిల్లా, తనకల్లు మండలం, కొక్కంటి గ్రామం సర్వేనెం.1730 నందు 4.340హెక్టార్ల విస్తీర్ణంలో కలర్ గ్రానైట్ క్వారీ స్థాపన కొరకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారిచే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కొరకు ఈ ప్రకటన జారీ చేయడమైనది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ వివరములు దిగువ పేర్కొనబడినవి:

1. కంపెనీ పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.	శ్రీమతి టి.జ్యోతి, సర్వేనెం.1730, కొక్కంటి గ్రామం, తనకల్లు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్
2. ప్రతిపాదిత స్థాపన ప్రదేశం సర్వేనెంబర్లతో సహా & భూమి విస్తీర్ణం	సర్వేనెం.1730, కొక్కంటి గ్రామం, తనకల్లు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ నందు మొత్తం మైను విస్తీర్ణం 4.340 హెక్టార్లు
3. సంప్రదించవలసిన వ్యక్తి పేరు, చిరునామా మరియు ఫోన్ నెంబరు	శ్రీ జగదీశ్వరరెడ్డి, డి.నెం.1-111, పెదబజార్, నంబులపులికుంట గ్రామం & మండలం, శ్రీ సత్యసాయి జిల్లా- 515521, సెల్ : 9959744290
4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.61.0 లక్షలు
5. ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	13,821 M³/Annum ల ఉత్పత్తి సామర్థ్యం గల కలర్ గ్రానైట్ మైనింగ్ కొరకు
6. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 19.08.2023 సమయం : ఉ.11.00 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత మైను స్థలం దగ్గర, కొక్కంటి గ్రామం, తనకల్లు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్

7. ప్రతిపాదించిన ప్రాజెక్టు యొక్క కార్యనిర్వాహక సారాంశం(తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ REIA సాధారణ ప్రజానీకం పరిశీలన కొరకు అందుబాటులో వుంచిన ప్రదేశాలు.
ఎ) జిల్లా కలెక్టరు & మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, శ్రీసత్యసాయి జిల్లా, పుట్టపర్తి
బి) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, అనంతపురము జిల్లా, అనంతపురము
సి) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వారి కార్యాలయం, APPCB, క్షేత్రీయ కార్యాలయం, కర్నూలు
డి) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, శ్రీసత్యసాయి జిల్లా, పుట్టపర్తి
ఇ) పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ప్రాంతీయ కార్యాలయం,(ఐఆర్ఓ) గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ - 520010
ఎఫ్) ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, APPCB ప్రాంతీయ కార్యాలయం, అనంతపురము, అనంతపురము జిల్లా
జి) తహశీల్దార్ వారి కార్యాలయము, తనకల్లు మండలం, శ్రీసత్యసాయి జిల్లా
హెచ్) గ్రామ పంచాయతీ కార్యాలయము, కొక్కంటి గ్రామం, తనకల్లు మండలం, శ్రీసత్యసాయి జిల్లా

ఈ విస్తరణ మూలంగా స్థానికంగా ప్రభావితమగు వ్యక్తులు మరియు ఇతర సంబంధిత వ్యక్తులందరూ (MoE&F నోటిఫికేషన్ నెం.ఎస్.ఓ. 1533, తేది: 14.09.2006 యొక్క వరుస నెం.7III(ii) (ఎ) మరియు (బి)నిర్వచించినట్లుగా) ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 దినములలోగా తమ లిఖిత పూర్వక స్పందనలను క్రింది సంతకం దారునకు దాఖలు చేయవచ్చును. అర్జీవారు పైన తెలియపరచిన సమయం, తేది యందు నిర్వహింపబడు పర్యావరణప్రజాభిప్రాయ సేకరణ యందు పాల్గొనవచ్చును.

ప్రదేశం : అనంతపురము
తేది : 17 .07.2023

సం/-
పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, అనంతపురము

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

హిందూపురం బ్రాంచ్ (1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టీటీడీ ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, ఆంధ్రప్రదేశ్ - 515201. E-Mail : iob1933@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచ్ [illegible] తేది:15-07-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 14,21,130.58 పై [illegible] + తదుపరి వడ్డీ, ఖర్చు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచ్ [illegible] "ఎక్కడ ఎలా వున్నది అలాగే" "ఏది ఎలా వుంటే అలాగే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అదే" పద్ధతి పై తేది.23-08-2023న [illegible]

సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. [illegible] రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) [illegible] సెక్షన్ 13(4) [illegible] https://www.mstcecommerce.com/auctionhome.ibapi [illegible]

రుణగ్రహీత & తనఖాదారు పేరు & చిరునామా : వి. శ్రీనివాసులు, తండ్రి : వి. [illegible], డి.నెం.25-1-105ఎ, (పాత డి.నెం.25-2-1), [illegible] హిందూపురం, ఆంధ్రప్రదేశ్ - 515201. వి. శైలజ, భర్త : వి. శ్రీనివాసులు, డి.నెం.25-1-105ఎ, (పాత డి.నెం. 25-2-1), [illegible] హిందూపురం, ఆంధ్రప్రదేశ్ – 515201 (రుణగ్రహీత/తనఖాదారు). హామీదారు పేరు & చిరునామా : శ్రీ పి. గంగాధర్, తండ్రి : శ్రీ పి. శ్రీరాములు, డి.నెం.500-4/633, [illegible] – 515761, ఆంధ్రప్రదేశ్.

NPA తేది. 01.07.2013	డిమాండ్ నోటీసు తేది : 28.09.2015
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.7,02,711/-	
స్వాధీనత నోటీసు తేది: 17.12.2016	
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ. 7,13,541/-	

స్థిరాస్తి వివరములు: హిందూపురం, [illegible] ప్లాట్ నెం. 19, వార్డు నెం.25, [illegible] నెం.41/1ఎ లోని మొత్తం 70 చ.గ.ల విస్తీర్ణం గల భూమి మరియు డోర్ నెం. 25/1/105ఎతో గల నివాస ఇంటి ఆస్తి శ్రీమతి వి. శైలజ గారి పేరున కలదు. హద్దులు: ఉత్తరం : 20 అడు రోడ్డు, దక్షిణం: శ్రీ వెంకటేష్ మరియు ఇతరుల ఆస్తి, తూర్పు : స్థలం నెం.19 లోని [illegible] ఖాళీ స్థలం. పడమర : ప్లాట్ నెం.20 లోని ఖాళీ ప్రదేశం.

రిజర్వ్‌ధర: రూ.11,44,000/- ధరావత్తు ధర : రూ.1,14,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

ఇ- వేలం తేది మరియు సమయం: తేది.23-08-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు [illegible] https://www.mstcecommerce.com/auctionhome/ibapi [illegible]

ధరావత్తు చెల్లింపువిధానం : [illegible] https://www.mstcecommerce.com/auctionhome/ibapi [illegible] 22-08-2023, సాయంత్రం 4.00 గంటలలోపు [illegible]

బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.24-07-2023 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుటకు తేది:24-07-2023 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది. 22-08-2023, సా॥ 4.00 గం॥ల వరకు
* ప్రభుత్వ స్థానిక పన్నులు [illegible]
* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https://www.ibapi.in , (2) https://www.mstcecommerce.com/auctionhome/ibapi లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచ్ మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టీటీడీ ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, ఆంధ్రప్రదేశ్ - 515201. ఫోన్ :08556-224066, మొబైల్ నెం: 7904301547 లేదా సర్వీస్ ప్రొవైడర్ : మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్ : 225-సి, ఎ.జె.సి.బోస్ రోడ్డు, కోల్‌కత్త-700020, (టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 15-07-2023, ప్రదేశం : హిందూపురం
సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
